Reg. No. M. 3152.

22-12-50 శుక్రవారం

ESTD. 1930

# జమీన్‌రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 51 |
| --- | --- | --- |

## ఆంధ్రరాష్ట్ర మహిళాసభ

ఈ నెల 29 - 30 తేదులందు

నెల్లూరులో జరుగును

ఇండియా పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి
జి. దుర్గాబాయి ఎం.ఏ బి.ఎల్‌గారు అధ్యక్షతవహిస్తారు
పార్లమెంటులో హైదరాబాదు సభ్యురాలు శ్రీమతి
పద్మజనాయుడుగారు ప్రారంభోత్సవంచేస్తారు.

ఆంధ్రరాష్ట్ర మహిళాసభలు ఈ నెలాఖరున జరుగునని ఇదివరలో ప్రకటించాము. ఆ ప్రకారం 29, 30 తేదులలో జరుగును. ఈ సభలు ఇంతవరకు ఇక్కడ జరుగలేదు. మరియు ఇటు రాయలసీమకును, అటు ఉత్తరసర్కారులకును అందుబాటులో సమంగా సౌకర్యంగానుండునవియు ఇంకను కొన్ని కారణాంతరాలచేతను ఈ తరుణంలో సభలు ఇక్కడ జరుపుట సముచితమని కోరినారు. ఈ స్వల్పకాలం మాకు లభించినందుకు మిక్కిలి సంతోషిస్తున్నాము.

జనవరి నెలాఖరులో బెంగుళూరులో జరగబోవు అఖిలభారత మహిళాసభకు ప్రతి జిల్లావారు తమ ప్రతినిధులను ఇచ్చటనే ఈ సభలో ఎన్నుకొని పంపవలసియున్నది. జిల్లా కమిటీలు తమ తీర్మానాలు వెంటనే 27 లోగా మాకు పంపకోర్తాము. స్త్రీలందరు ఉత్సాహంతో పాల్గొని జయప్రదం చేయ ప్రార్థితులు. —ఆహ్వానసంఘం.

నేడే విడుదల!! ★ ★ నేడే విడుదల!!!

# శ్రీ సాయిబాబా

పరమపూజ్యుడగు "బాబా" జీవితచరిత్ర
నేడొక మహోన్నత చలనచిత్రముగా సృష్టింపబడినది.

★ ★ ★ ★ డైరెక్టరు: పట్టాభి ★ ★ ★ ★

నెల్లూరు * క్రొత్తహాలు

విజయవాడ * జహ్వార్
రాజమండ్రి * శ్యామల
తెనాలి * శ్రీ వెంకటేశ్వర
గుంటూరు * న్యూ సిటి
విశాఖపట్నం * నేషనల్
కాకినాడ * మినర్వా
బందరు * సరస్వతి
ఒంగోలు * జయలక్ష్మి
చీరాల * మోహన్
అనకాపల్లి * పరమేశ్వరి
చిత్తూరు * శ్రీ



ఆంధ్రా:
జయంతీపిక్చర్సు, H. O. గూడూరు. B. O. విజయవాడ
రాయలసీమకు:
శ్రీ విజయలక్ష్మిపిక్చర్సు - బళ్ళారి — మద్రాసు.

# ఆ వేదనా గీతి!

ఎందుకు? ఎందుకు!!
ఈ ఆవేదన???
హృదయాలను దహియించే
పరివేదన!

* * *

అన్న కాదు నాన్న కాదు
నాన్నను కన్న తాత కాదు
ఎవరో ఈ పటేలు
ఎవరో ఈ గుజరాతీ
ఎందుకు ఎందుకు?
ఈ ఆవేదన
హృదయాలను దహియించే
పరివేదన!

* * *

నాడు వెడలిన గాంధీజీ
మొన్న వెళ్ళిన బెర్నార్డ్ షా
నిన్న వెళ్లిన అరవిందుడు
నేడు వెళ్లిన వల్లభుడు
ఎందుకు పుట్టారీ విషాద విశ్వాన
కసాయిలోకాన!

* * *

పటేలు... పటేల్ .... పటేల్
పల్కులు కావు
కావు కావు
విప్లవాల ఘంటికలు
ఖణేల్ ఖణేల్ నిక్వణ
ఘంటారవములు
అందుకే...
ఠకేల్ ఠకేల్
ఆ చర్చిల్ గుండెలు
గుభేల్ గుభేల్
సామ్రాజ్యవాదములు
ప్రకోపించిన
ప్రళయాకారం
ప్రజ్వలించిన
ప్రవిమల తేజం
ఉద్ఘోషించి ఉద్వేగించి
ఉద్దీపించి ఉత్తేజించి
విద్యుత్తలంలో భానునిలాగా
జాతి లేచింది
నీతి పొంగింది
స్వతంత్రసంకల్ప మహోద్యమమది
సాగింది
విజయాలనిడి
చేరింది...
అందుకే...
అది గమనానికి వచ్చి
తపించుచున్నవి హృదయాలెన్నో
జపించుచున్నవి శాంతి శాంతిఅని!

* * *

భారత రైతు
రైతు భారతికి
రణరంగంలో రణమల్లుండై
విజయలక్ష్మితో ఊరేగాడు
అందుకే...
అందుకే...
స్పందించినవి హృదయాలు
కన్నీటిని పన్నీటిని
జాలువార్చినవి నయనాలు!

* * *

అతాడు
బార్డోలీ రైతు
రైతుభారతకి 'దమసింగా' గర్జనలో
కొండలు గనులు ప్రతిధ్వనించి
ఊగిపోయినవి [illegible] హాల్

హలాయుధుని
బలాలపొంగి
బలాలనంతా పిల్చిచేసినవి
ఆ వీరుడే
ఈరైతుల సోదరుడు
స్వాతంత్ర్య సమరయోధుడు
సర్దారుపటేలు...
లేడు ఈనాడు
రాడిక ఏనాడు
అందుకే
ఆవేదన
ఎడతెగని పరివేదన
విడిపోని సంశోధన!

* * *

కూలిన శిలల శిఖరి
రాలిన తారల రవళి
ఏలనో ఎందుకో మరెందుకో
కనపడుతున్నది నిశీధం
వినబడుతున్నది పెద్దరోదనం!

* * *

ఒకనాడు
హస్తినాపురిని కదిలించే
కోరల కలలను కత్తిరించే
కుట్ర...
కాదు కాదు అది ప్రళయమృత్యువు
జాతిని సమాధి చేయడానికి
పన్నిన పద్మవ్యూహం
నవభారత తేజపటాన్ని
చించివేసే ఇనుపచేయి
ఎదురైన ఆ క్షణం
అగ్ని పరీక్ష
అయినా
ఈ రైతుకేల
గరళకంఠుడో
నిటలాక్షుడో
చిటికెలో తప్పించాడు పటేలు:
పటేలు... కురుక్షేత్రంనాటి భీముడు
సర్దారు సవ్యసాచి..
అందుకే
ఆరని ఆవేదన
తీరని పరివేదన!

* * *

మొన్న కాదు
నిన్న పుట్టిన
స్వాతంత్ర్య కుసుమం
తొలిరేకును విప్పింది
మలిరేకును విచ్చింది
తుంచడానికి పొంచుకున్నై
తేలు హస్తాలు!
కుతాకేళి చిత్రాలు!
రక్తదాహ శస్త్రాలు
కాచిందీ కర్షకుడే
పెంచిందీ తోటమాలియే
ఉంచాడా పూలకుండలి!
అందుకే
అతడు కర్షక సామ్రాట్టు
జాతి చరిత్రకు మూలవిరాట్టు!
కనుకే
అంతరించని సంతాపం
చింతలతీరని పరితాపం!

* * *

నౌఖాలీ నరబలులు
బీహారు హాహాకారాలు
కలకత్తా కాళీనృత్యం
పంజాబు పచ్చిరక్తాలు
అమృతసర్ హాలాహలాలు
ఏరులై వాగులై
సాగిన రుధిర వాహినులలో
ఊగిన శిథిల శకలకేశాలు
లేచిన ఘోరగభీర కరటాలఘోషల
ప్రళయానిలాలు
కాగిన కేదల హృదయాల ఆక్రందనాలు
ఎన్ని దారుణాలు!
ఎన్ని నరకాసుర తాండవాలు
వందలు.
వేలు...
లక్షోపలక్షల నరభక్షకుల
నగ్ననృత్యాలు...
నవభారతి ఆపాదమస్తకం
కెవ్వుని నెత్తురు మరకలు..
ఎలా మాన్పాడీవ్రణాలను!
ఎలా తుడిచాడీమచ్చలను!
ఎలా కడిగాడీ కలుషాలను!

## శ్రీ కె. సభా

అతడు విశ్వవైద్యుడు
అధికేళ
అతని పరాక్రమ
రైతుకేల!
కనుకనే
ఈ కన్నీరు
ఇలా కలాన్ని కదిపివేసే
పన్నీరు!

* * *

తెగనిల్చిన నిజామువాడు
పగబట్టిన రజ్వీగాడు
పొగరెక్కిన లాయకాలీ
త్రాగిన కాశ్మీరక్తురులు
తేలపెనిములు!
చెరచిన శీలవతులు
ఎందరు ఎందరు
వందలా కాందిశీకులు!
డెబ్బది గంటల ముట్టడికే
తొర్రుపగిలి దిమ్మదిరిగి
వాడల్లను కలదుకొన్నాడు!
రాజాలు తరాజులు
కొవ్విన్న ఏనుగు గున్నలు
ఈనాటి కుక్కపిల్లలు
ఎక్కడిదో ఈ శక్తి
బక్కరైతు మహాయుక్తి
సమైక్యభారత శిల్పకా చమత్కృతి!
పాకిస్థాను పకపకతోడు
సంస్థానాలు సర్వాన్తై
తప్పక కాటులు చేస్తాయి
ఎర్రకోట గోడలే కూలుతాయి
త్రివర్ణ పతాకాలు వాలుతాయి
మళ్ళీ మన చిత్తవాలు తొలగిస్తాయి
అనుకున్నది ఫిరంగిజాతి
సవాల్ అన్నాడు
చర్చిల్ గాడు!
ఓయ్ ఓయి
కరివాడా!
అశోకుడు మావాడు
అక్బరూ మావాడే
నీజాతి గోచిపెట్టకముందు
నీ కొంపకు గోడకట్టకముందు
రాజ్యాలేలాడు మావాడు
అనాడే మా జాతి
ప్రభవించి వికసించి
ప్రజ్వలించి పరిమళించి
పరవశించింది!
అన్నాడు. నోరు మూయించాడు.
చెంపలు వాయించాడు.
ఎదురులేనిది
వాడి దెబ్బలు
చెరుగులేనిది
వాడి పల్కులు
తిరుగులేనిది
వాడి అడుగులు
ఎరుగడు ఎరుగడు అపజయము
వాడిచేతలు!
అందుకే
అతడు సర్దార్
నాయకులలో మాణిక్యం
యుగంధరులలో యుగపురుషుడు!
కనుకనే ఈ శోకాకులం
కడతేరని బాధలబలం!

* * *

ఎప్పుడు భూద్విజేశాలో
అశోక చక్రాన్ని గోతులుత్రవ్వి
బౌద్ధాన్ని చంపిన కిరాతకులు
బుద్ధుల నరికిన
యమఘాతకులు
[illegible] చరిత్ర పురుషుడు
నిలిపి వెలిగించాడీ వెలుగులకేల!
అందుకే
ఈబాధ
హృదయాన్ని దహియించే విషాదగాథ!

* * *

పల్లెలో పుట్టిన ఈమల్లునికి
కొల్లలు కొల్లలు విజయాలు
మనజాతిక పెద్దబిడ్డడు
కొంచానికి రాదుకోపం
వచ్చినకోపంతో
హెచ్చినరోషంతో
కొట్టుకుపోతుంది
ఎదుటివాడిపాపం
ప్రతిఘటనలపోసం!
సత్తువా తూచడానికి
దక్షమా కొలవడానికి
బలమా విలువడానికి
తరమా తెలవడానికి
శక్తాదా విలవడానికి
ఎంతకోదించినా
చింతి చితి...చితి...
సాంకేతాలతో
మంత్రాలుసాగించే
పాతకులు
ఉన్నారు...ఉన్నారు
వందలు వందలుగా
మందలు మందలుగా
కాంగ్రెస్ మహాసంస్థలో!

—కొరవ 3 పేజీలో

(2-వ పేజీ తరువాయి)

కాటికి కాళ్లుచాచినది కాంగ్రెస్
కాటికి ఎదురున్నది కాంగ్రెస్
కాటికి చేరువున్నది కాంగ్రెస్
చేటితో...
ఈ..
చాటితో...;
అది...
కాటికాపరులతో...
కూలిపోతుందో
గతిలేక..
చితిలోపడి
చిట చిట మని
ఊడికినస్తుందో?
దింపుడు కళ్లెంనుండైనా
కంపులను కడుగుకొని
వంపులను దిద్దుకొని
కండబలంతో
గుండెబలంతో
పండించుకున్న భారతాన్ని
నిండుకుని నీతిని నిలుపుకుంటుందో
ఎవడికి తెలుసు?
అందుకే
ఆవేదన
అందరిహృదిలో
పరివేదన!

• • •

రైతులలో రైతు
కూలీలలో కూలి
కనబడవా సింహగర్జనలు
వినబడవా మేఘనినాదాలు
తొణకనిగుండెలు
బిగిసినపిడికిళ్లు
ఆ...
ఉక్కులనేత
వృక్కులలేవు
ఎక్కడికో అదెక్కడికో
వక్కా వెళ్ళాడు!
దిక్కుదిక్కు చూస్తున్నది
చుక్కానిలేక మననావ?
అమరలోకం...
ఊంటే!
అజరామరుడు
బాపూజీ
కవితాకోకిల
సరోజిని
మాతృశ్రీ
కస్తూరి
గురుదేవుడు
రవీంద్రుడు
మందారము అరవిందుడు
రమ్మనిపిలిచారు?
అది
అనుమానం!
అయినా
పటేలులేడు..
మిగిలింది మనం!
మానవులుకాని మానవులం
గుండెలులేనే రాక్షసులు
గుండెలులేని బండరాళ్ళు
రెండూ రెండురకాలు!
అందుకే
ఈవేదన
చితిలా రగిలే
శరీవేదన?

• • •

ఏడ్చేవారు కొందరు
ఏడ్చినట్లు నటించేవారు కొందరు
కన్నీటికణాలలో

# లోకాభిరామాయణం

— చండి జగన్నాథం

## కొరియా కొట్లాటలో ఉభయ పక్షాలకు గర్వభంగమైనా జ్ఞానోదయం కాలేదు — దక్షిణాఫ్రికా వర్ణవిద్వేషాన్ని అమెరికా బ్రిటన్ దేశాలు నిరసించినపుడే నిజమైనఒత్తిడి తగులుతుంది — బ్రిటన్ సౌఖ్యంకోసం ఇతరులవద్ద ప్రాధేయపడదు — హిందూకోడ్ బిల్లు మన పార్లమెంటుకే ఒక సవాలు

కొరియా కొట్లాట కొత్త సూచనలు కన్పించడంలేదు. కమ్యూనిస్టు సేనలు 38 వ అక్షాంశ రేఖను దాటినవి. అమెరికా - రష్యా ప్రతినిధులు కలహాపు ధోరణిలోనే ప్రపంచ సమితిలో మాట్లాడుతున్నారుగాని ఏదోవిధంగా రాజీకి వస్తామనీ అనడంలేదు.

పాగానే పడమన్నారు, జారితే పడమన్నారు. కొరియా— ఉభయపక్షాలకూ సాగింది - పడినారు. గర్వభంగమయినా, జ్ఞానోదయం కాలేదు.

ఇటీ - వాతావరణంలో మన రావుగారి ప్రయత్నాలు సాగించడం దుర్లభం. అమెరికా తదితర సేనలు ఇంకా చీనా - కొరియా - ధార్మ్యశాలను వదలిపోవాలని లేకడ చైనాప్రతినిధి చెప్పి వుండెను. కొరియానుంచి తక్షణం ప్రపంచసమితి సేనలు పోతేగాని రాజీ అసంభవం అని రష్యా ప్రతినిధి అంటున్నాడు.

ముందు పోరాటం ఆపండి - అని రావుగారి నాయకత్వాన 13 దేశాలు ఏకమైచేసిన విజ్ఞాపనకు తగువిధంగా ఉభయలు ఇద్దరు సమాధానమిచ్చారు. అమెరికా ప్రతినిధి అన్నాడుగదా:- 'సమస్యపరిష్కారానికి సూచనవుంటే, పోరాటం ఆపించవచ్చు, లేకుంటే పనికిరాదు. రష్యా ప్రతినిధి అన్నాడుగదా:- 'పోరాటం ఆపించడం అమెరికాకు ఇష్టమే అంతర్యంలో. వ్యవధి లభ్యమవుతుంది. పిమ్మట గట్టిగా అమెరికాదళములు దెబ్బతీయగలవు. ఈ మాత్రం మాకు తెలియదా? ముందు అమెరికన్ల సేనలు కొరియా వీడితేతప్ప, పోరాటం ఆపించేందుకు మేం అంగీకరించము.'

రావుగారి ప్రయత్నాన్ని లోకం హర్షించింది. 'తమ ఈ చేష్టలు తేలే మంచివేకావచ్చును గానీండి - మాకు పనికివచ్చేవికావు గనక క్షమించండి' అంటూ రష్యనులు దానినిగురించి ఆలోచించుటకు నిరాకరించారు.

★

దక్షిణాఫ్రికాలో వర్ణవిభేదశాసనం అక్కడి శ్వేతియులకు కొందరికి ఇష్టాన్లేదు అసహ్యమనిపిస్తున్నది. ప్రపంచ సమితి ఎదుట, దేశ దేశాలు తమ దేశాన్ని ఛీకొడుతుంటే, విని సహించలేక, మెథడిస్టు క్రైస్తవ క్షేత్రయులు తమ గురుబృందంతో కూడా కలిసి, రంగుజాతులను కేటాయించే శాసనాలను ఖండించారు.

అమెరికా - బ్రిటన్ దేశాలు గట్టిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వపు దుర్మార్గములను నిరసించవలెను. అప్పుడే ద. ఆ. ప్రభుత్వంపై కొంత ఒత్తిడి నిజంగా తగులుతుంది. అంతవరకూ ఎవరు ఎన్ని ఖండనలు చేసినా దున్నపోతుమీద వర్షం కురిసినట్లే.

ఇంతవరకూ ఒంటరిగా రెవరెండ్ మైకేల్ స్కాట్ రంగుజాతులపక్షాన సాగించే పోరాటమునకు ఈ మెథడిస్టులు చేసేడు వాదోడు ఏవం దుడు, నిజ అభినందనీయము.

★

జనవరినుంచీ బ్రిటన్ మార్షల్ ఎయిడ్ సహాయాన్ని అమెరికావద్దనుంచి పొందదు. ఇది తాత్కాలిక నిర్ణయం.

రేపు అట్లాంటిక్ సంధివమసరించి, బ్రిటన్ మరింత రక్షణసన్నాహం చేయవలసివస్తే, అప్పుడు మళ్లీ భిక్షాందేహి అనవచ్చునని తాత్పర్యం. ఐతే బ్రిటన్ ఎన్నటికీ ఇతరులవద్ద సౌఖ్యానికై ప్రాధేయపడదు. నిరాలోగి ముష్టి!

ఇప్పటికి 269 కోట్ల 43 లక్షల డాలర్ల సహాయాన్ని బ్రిటన్ అమెరికావద్దనుంచి మార్షల్ ఎయిడ్ క్రింద 1948 ఏప్రిల్ నుంచీ ఇంతవరకూ పొందినది. దీని ఫలితంగా, 21 కోట్ల 19 లక్షల పౌనుల విలువగల ఎగుమతి బ్రిటనుకు పాలండు చేతికి గలిగింది. ఇంతటి అభివృద్ధి యుద్ధానంతరం ఎన్నడూ కలుగలేదు.

ఈ అభివృద్ధి శాశ్వతం కాకపోవచ్చును, ఇతరమైన ఇబ్బందులు రావచ్చును. అప్పుడు మళ్ళీ చేయిచాచవలసిరావచ్చును. అందుకనే మా క్షేత్ర సహాయం ఆగ్రహించు చేయవద్దన్నదట.

★

హిందూకోడ్ బిల్లును ఆక్షేపించేవారు రైల్వే ప్రయాణాలు, ఆస్పత్రికి వెళ్లటం, మాను కోవలెను.

రైలు, మోటారు, పోస్టాఫీసులు ప్రజల బహిరంగ వ్యవహారానికి ఎంత ముఖ్యములో, అట్లనే సంఘ అంతరంగిక వ్యవహారానికి కొన్ని ఏర్పాట్లు అత్యవసరములు.

అవే హిందూకోడ్ బిల్లులోవున్నవి. సర్వులు ఆమోదించదగిన అంశాలు.

కాని సంఘచైతన్యంలేని దేశనాయకులు మనకు లభ్యం కావడం మన దౌర్భాగ్యమే. మన పార్లమెంటు ప్రతినిధులు సరేసరి. అక్షరలక్ష లిచ్చినా, విషయం గ్రహించలేని పుణ్యాత్ములు.

మన పార్లమెంటుకే ఈ బిల్లు ఒకసవాల్.

దీనిని ఆక్షేపించేవారే కదకు స్వర్గాలో, అంత పట్టుదలగా దీనికై పోరాడేవారో - అంతెక్కడకే గెలుస్తారో చూడవలసియున్నది.

---

## ఓటర్సులిస్టు సవరణ తేదీ పొడిగింపు

కొత్త ఓటర్సులిస్టులో ఎవరైనా సవరణలు గావించుకోదలచినవారు, క్రొత్తగా ఓటరుగా చేరదలచుకొన్నా, గడువును 1951 జనవరి 15 తేదీ వరకు పొడిగిస్తూ ఎన్నికల కమీషనర్ ప్రకటించారు. ఈగడువు యిదివరకు 1950 డిసంబరు 28 తేదీవరకే వుండినది.

ఎన్నో యుగాలు
కనబడనిపార్థాలు
భాగాల అదృశ్యంతో
భారతానాని సహారా!
ఇప్పుడుతొలిచింది
ఇనుపగొలుసాను
దేశం అందుకులా
రాకాసులచేతులు
దేశం స్వాదయంలో
భూకాంపములుగులు
ఏకైకవీరుడు నెహ్రూ
చిగురుతున్నాడీ శ్మశానంలో
శివతాండవం జరుగుతుందో!
నవలోకం లేస్తుందో!
జవహర్ జవాబులారి!

---


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల పెందర్పును గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసులు ఆనందము నొందుడు

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని చొట్లు మీ చేతిమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన కెదజల్లును.

శుద్ధమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY

# చిత్రజగత్

ఆముంచర్ల

## పాఠకుల ప్రశ్నలు

—సం. సుబ్రహ్మణ్యం, నెల్లూరు

ప్ర: "జీవితం"లో కథానాయకుడు కథానాయిక ఎవరెవరో తెలుపకోరెదను.

జ: మూర్తి కథానాయకుడు, వరలక్ష్మి కథానాయిక. మూర్తిగా నారాయణరావు, వరలక్ష్మిగా యస్. వరలక్ష్మి నటించారు.

* * *

—సి. యస్. శర్మ, నెల్లూరు

ప్ర: యన్. టి. రామారావుగారి పూర్తి అడ్రసు దయచేసి తెల్పెదరా?

జ: 15, విజయరాఘవాచారి రోడ్డు, టి. నగర్, మద్రాసు—17.

—ఆర్లె రాఘవయ్యనాయుడు, తెనాలి.

ప్ర: నేటి సినిమాలనుగురించి మీ అభిప్రాయ మేమిటి?

జ: మీ ఉద్దేశం మనదేశంలోని సినిమాలు, ముఖ్యంగా తెలుగుసినిమాలనికదూ? కేవలం వ్యాపారమని, కళా దృష్టి [illegible] తప్ప వేరొకటి కాదని నా అభిప్రాయం.

* * *

ప్ర: "కీలుగుఱ్ఱం"లో నటించిన మాణిక్యాలరావు గారు ప్రస్తుతం ఏమిచేయుచున్నారు?

జ: ఏంచేస్తున్నారోమరి!

ప్ర: "లైలామజ్ను"లో నాగేశ్వరరావు పయన మనమే ప్రియతమా మనమరచిపోకుమా...అని తరువాత సుఖపడుమానీకైనా అని పాడుతాడు ప్రేమించిన పురుషునిదగ్గర సంసారం చేయాలంటే ఏ స్త్రీఅయినా ఎలా సుఖపడుతుంది మహాశయా?

జ: మా పత్రికలో ప్రశ్నలకు బహుమానాలు పెట్టలేదుగానీ, లేకుంటే ప్రథమ బహుమానం ఈవారం మీకే అయివుండేది...అవునవును ఎలా సుఖపడుతుంది, ఏ స్త్రీగానీ?

* * *

—తెన్నేగంటి సీతారామయ్య, తెనాలి

ప్ర: ఇప్పటికి ఎన్నో తెలుగుచిత్రాలుతీశారు. కానీ వాటిలో ఏ ఒక్కటైనా బాల విజ్ఞానానికి తోడ్పడే చిత్రమున్నదా? లేక మరియే ఇతర భాషల చిత్రాలలోనైనా ఉన్నదా?

జ: డబ్బు - లక్షలు - డబ్బుకోసం, చిత్రాలు తయారవుతున్న ఈ దినాలలో బాలవిజ్ఞానమేమిటయ్యా చాదస్తం గాకపోతే! సినిమాలు విజ్ఞానంకోసం కానేకావు-అయితే ఇతర భాషలలో వున్నాయన్నమాట వాస్తవమే. నేను చూచినది ఒక్కటే- "విజర్డ్ ఆఫ్ ఓజ్" అనే పంచరంగుల హాలీవుడ్ చిత్రం.

* * *

ప్ర: "స్వప్నసుందరి"ని గూర్చి మీ అభిప్రాయ మేమిటండి?

జ: అదీ ఒక జానపదచిత్రరత్నమే అని.

* * *

—ఈదర సుబ్బారావు, తెనాలి

ప్ర: కుక్క- జానపదచిత్రాలను రూపుమాపి ప్రజలకు అత్యవసరమైన సాంఘికచిత్రాలు తయారుకావాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ: ప్రజలకోసం చిత్రాలు తయారయ్యేరోజులు రావాలి. అంటే పరపీడన పరాయణత్వం నశించాలి. అందుకోసం ప్రజలుకృషిచేయాలి.

* * *

ప్ర: నాగయ్య, నారాయణరావు మొట్టమొదట నటించిన చిత్రాలేవి?

జ: నాగయ్యగారు "గృహలక్ష్మి"లో నారాయణరావుగారు "జీవనజ్యోతి"లో.

—రాజపాల, నెల్లూరు.

ప్ర: ఒక్కసారి స్వప్నంలోకనబడిన సుందరి నాగేశ్వరరావుకు నిజంగానే దొరికిందిగదా, అనేకసార్లు స్వప్నంలో కనబడినా నేను వరించిన సుందరి ఒక్కసారిఅయినను నాకు దొరకకుండుటకు కారణము? దానికి నేనేమి చేయాలి?

జ: "లోకో మోటో గే" మంత్రం జపించడమే ఏకైకమార్గం. అన్యథా శరణం నాస్తి.

* * *

—ఏ. వెంకటనర్సయ్యా, జగన్నాథపురం.

ప్ర: ప్రజలు తరచుగా జానపదచిత్రాలుచూస్తూయుంటారు గానీ సాంఘికచిత్రాలు అంత తరచుగా చూడరు, కారణమేమిటండీ?

జ: ప్రజలలో అటువంటి పక్షపాతమేమీలేదు. తరచుగా 'జానపద' చిత్రాలే వస్తున్నాయి గనుక వాటినిచూస్తున్నారు.

* * *

ప్ర: విజ్ఞానం, వినోదం, నీతికలిగించే చిత్రాలలో— [illegible]

## రైతు పంచాంగం

### గమనిక

రవి, గురు, క్షేత్రమున శుక్రుడు, ఉచ్ఛక్షేత్రమున యుండుటవలన ఈతిబాధలు కొంతవరకు ఉపశమించవచ్చును.

### శుక్రోదయము

డిసెంబరు 24 తేది శుక్రోదయమువలన వర్ష [illegible] కారణము.

### ఉదయాస్తమయములు

డిసెంబరు 20 తేదిమొదలు 31 తేదీవరకు ఉదయం గం॥ 6.21 అస్తమయం గం॥ 5.32 ని.

### డిశంబరుతిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 23 | శని. చతుర్దశి | పగలు | 1.1 | గం॥ వ |
| 24 | ఆది. పూర్ణిమ | ,, | 3.9 | గం॥ వ |
| 25 | సోమ. బ॥ పాడ్యమి | సా॥ | 5.2 | గం॥ వ |
| 26 | మంగళ. విదియ | సా॥ | 6.35 | గం॥ వ |
| 27 | బుధ. తదియ | సా॥ | 7.35 | గం॥ వ |
| 28 | గురు. చవితి | రాత్రి | 8.18 | గం॥ వ |
| 29 | శుక్ర. పంచమి | ,, | 8.14 | గం॥ వ |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# పరిశ్రమల మంత్రి వద్దకు నెల్లూరుజిల్లా చేనేత కార్మికుల ఆకలియాత్ర







10-12-50 తేది పరిశ్రమలమంత్రి శ్రీ కె. మాల్లస్వామిరెడ్డియార్ గూడూరుకువచ్చిన సందర్భంలో, జిల్లాలోని దాదాపు 7, 8 వందల చేనేత కార్మికులు ఆకలియాత్రసాగించి, నూలుకొరతవల్ల ఎన్ని కుటుంబాలు నిరుద్యోగులై, తిండికి అలమటిస్తున్నవో సాదృశ్యంగా చెప్పుకొన్నారు. ఆ సందర్భంలో 'జమీన్ రైతు' ప్రత్యేకవిలేకరి తీసినఫోటోలివి. మొదటిచిత్రంలో యాత్రగా సాగిస్తున్న చేనేతకార్మికులు; రెండవదానిలో, మంత్రిగారి సందర్శనార్థమై [illegible] బంగళా ముందు శాంతియుతంగా బారులుతీర నిలబడి వుండడం చూడవచ్చును. మూడవచిత్రంలో, వివిధ ప్రాంతాలనుండి. బానెర్లతో, ఎంత వుత్సాహంతో వున్నారో చూడండి.

*

జీవాంజన

తలనొప్పి, రొమ్మునొప్పి. ఒళ్లునొప్పులు, వాతనొప్పులు, కీళ్లనొప్పులు, జలుబు, గొంతురాపు. దగ్గుకు అమోఘమైనది.

అన్ని అంగళ్లలో వున్నది.

జమీన్ రైతు

సంవత్సరం చందా 10—0—0

అర్ధ సంవత్సర చందా 5—0—0



ప్రసిద్ధ అమెరికన్ శాస్త్రజ్ఞుడు రాబర్టు విలియమ్స్ 2 తేది నెల్లూరు వచ్చినప్పుడు, జిల్లా రైస్ మిల్లు స్వంతదార్ల తరఫున శ్రీ ముడునూరు కిన్నయ్య శెట్టిగారిచ్చిన 'టీ' పార్టీ సందర్భంలో తీసిన చిత్రం. ఇందులో విలియమ్స్ దంపతులు, కలెక్టరు ఆదిగాగల అధికారవర్గం, చేర్మన్ ఎ. సి. సుబ్బారెడ్డి, మిల్లు ఓనర్లు గలరు.

# జమీందారీ సమస్యలు

## శిస్తు తగ్గుదల చట్టం సవరణ

1947 లో చేయబడిన శిస్తుతగ్గుదల చట్టంలోని కొన్నిలోపాలను సవరించుటకు, తయారైన సవరణ బిల్లు తేబడి, యీనెల 13 తేది శాసనసభలో ఆమోదింపబడినది. ముఖ్యసవరణలు:- (1) ఎస్టేట్లు ప్రభుత్వం స్వాధీనపెట్టుకొన్నను, స్వాధీనపెట్టుకోక పోయినా శిస్తుతనూలుచేసే అధికారం (సెటిల్మెంటు వాయిదాలప్రకారం) ప్రభుత్వానికి వుంటుంది. (2) బకాయి శాకీలకు వడ్డీగూడా వసూలుచేసే అధికారం. (3) శిస్తుతగ్గుదల చట్టప్రకారం కోర్టులో డిక్రీఅయిన కేసులుగూడా సవరింపబడాలని, నిల్వలోవున్న కేసులు తోసివేయబడాలని, అమలు జరిగే కేసుల్లోగూడా అన్వయింపబడాలని (4) ఎస్టేట్లలో శిస్తు తగ్గించి వసూలుచేసే అధికారం ప్రభుత్వానికిమాత్రమే వుంటుందని. యివీ ముఖ్యసవరణలు.

* * *

స్వాధీనపెట్టుకొన్న ఎస్టేట్లలో ధాన్యపు శిస్తులను, మట్టుపరిక్కల రేట్ల ప్రకారం రొఖ్ఖ శిస్తులుగా మార్చుటకు యిదివరకే వుత్తర్వులు యివ్వబడివున్నవని 13తేది శాసనసభలో రివిన్యూమంత్రిగారు చెప్పినారు. మరిన్ని బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు 1859 ఫసలీనుండి యిది అన్వయింపబడాలని కోరుచున్నారని, ఆవిషయం పట్టిరీత్యా ఎంతవరకు వీలగునో ఆలోచిస్తామని, శిస్తురెమిషన్ విషయంగూడా న్యాయశాస్త్రరీత్యాగల చిక్కులనుగూర్చిగూడా ఆలోచిస్తామని రివిన్యూమంత్రిగారు చెప్పిరి.

వెంకటగిరి తాలూకాలోని ధాన్యపుగ్రామాల శిస్తుల విషయాన్నిగూర్చి రివిన్యూమంత్రిగారి వద్దకు వెంకటనారాయణరెడ్డిగారితోగూడా రైతులు రాయబారంవెళ్లగా ఆ శిస్తులవిషయంలో స్టే యిచ్చినట్లు తెలుస్తున్నది. ఆ వివరాలు తర్వాత.

* * *

## మిగిలిన జమీన్ల స్వాధీనం

★

తక్కిన ఎస్టేట్లను 3-2-1951 తేదిన ప్రభుత్వ స్వాధీనపరచుకోబోతున్నదని గజెట్ లో ప్రకటింపబడింది. జిల్లాలవారి: చెంగల్పట్టు 333; మద్రాసు 5; ద. ఆర్కాడు 38; ఉ. ఆర్కాడు 67; మధుర 34; కోయంబత్తూరు 9; తిరునల్వేలి 70; తంజావూరు 94; తిరుచునాపల్లి 55; రామనాథ్ 62; చిత్తూరు 44; తూ. గోదావరి 1; కృష్ణ 2; నెల్లూరు 26; గుంటూరు 14. మొత్తం 853 ఎస్టేట్లు.

— —

# విశాలాంధ్ర

### వివిధ జిల్లాల వార్తలు

## జమీందారీరద్దు ట్రిబ్యునల్ విజయనగరం. వారి కార్యక్రమం

1951 జనవరిలో విజయనగరం ఎస్టేట్స్ అబాలిషన్ ట్రిబ్యునల్ వారు ఈక్రిందివిధంగా సమావేశమవుతారు.

| | |
|---|---|
| తే 2 ది నుండి 6 వరకు, 16, 17, 29, 30, 31 దీలు | విజయనగరం |
| తే 8 ది నుండి 10 వరకు | సేలం |
| తే 20 ది నుండి 22 వరకు | కడప |
| తే 24 ది నుండి 24 వరకు | చిత్తూరు |

* * *

## కంట్రోళ్ళ వ్యతిరేకసభ

4 తేది విజయవాడలో జరిగిన కంట్రోళ్ళ వ్యతిరేక మహాసభలో ఈ క్రిందివిధంగా తీర్మానించారు:-


ప్రతి గ్రామంలోనూ 1951 జనవరి ఒకటో తేదీ కంట్రోళ్ళ వ్యతిరేక దినం జరపవలెనని, బెల్లం ధరమీదగానీ ఇతర చోట్లకు రవాణా చేయడంమీదగాని కంట్రోల్లు వుండరాదని, మార్కెటు ధరప్రకారం అమ్ముకోడానికి ఉత్పత్తిదారుకు స్వేచ్ఛవుండాలని, చక్కెర మిల్లులకు సప్లయిచేసే చెఱకుకు జోనల్ పద్ధతి వుండరాదని, ఉత్పత్తిదారు బెల్లం తయారుచేసుకోదలచినా, ఫ్యాక్టరీకి అమ్మకోదలచినా స్వేచ్ఛవుండాలని, జీవితావసర వస్తువులమీద కంట్రోళ్ళు పూర్తిగా ఎత్తివేయాలని కోరుతూ తీర్మానించారు.

* * *

## పశ్చిమకృష్ణ రైతు కాంగ్రెస్ తీర్మానాలు

10 వ తేదీ విజయవాడలో జరిగిన పశ్చిమ కృష్ణ రైతుకాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ఇలా తీర్మానించారు:-

(మిగత 6 వ పేజీలో) —

శాస్త్రీయమైన భృంగామలక తైలం

*

కల్పాశ్రమము నెల్లూరు

# సర్దార్ అంతిమయాత్ర

సర్దార్ పటేల్ అమర పరిశింతప్ప, ఆయన భౌతికమూర్తి యిక మనమధ్యలేదు. జవహర్ చెప్పినట్లు 15 తేది 9.37 కు మహోజ్వల చరిత్రతో కూడిన ఒక మహావ్యక్తి జీవితగాథ సమాప్తి పొందింది.

సర్దార్ మరణవార్త ప్రపంచమంతా ప్రకటింపబడగానే ఒక్క క్షణంలో ఎగబ్రాకిపోయింది. భారతభూమి పిడుగులాంటి యీవార్తతో నిలువునా క్రుంగిపోయింది.

అన్ని రాష్ట్రాలలోని ఆయన అనుచరులు గాఢ సంతాపంలో మునిగిపోయ్యారు. రెక్కలుకట్టుకొని తమ నాయకుని కళేబరాన్నయినా కడసారి చూచి, ఆయన అంతిమయాత్రకు భక్తిపురస్సరంగా తోడ్పడటానికి బొంబాయి వాలారు. బొంబాయి విమానాశ్రయం రోదించింది.

మొట్టమొదటగా మధ్యపరగణాల గవర్నర్ పట్వారి దిగాడు. తర్వాత మావలంకర్, బిర్లాలు ఢిల్లీనుండి వచ్చారు. సంస్థానాల సమ్మేళనంలో సర్దారుకు అండగావుండిన వి. పి. మీనన్, దేవదాస్ గాంధీగారలు చేరారు. సరిగా 4.02 కు నెహ్రూ, రాజాజీ, రాజేంద్రప్రసాద్ గారలు ప్రత్యేకవిమానంలో చేరారు. హైదరాబాద్ ప్రధాని వెల్లోడి, సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు బిందూ, మద్రాసు గవర్నరు, బరోడా, మధ్యభారత్ రాజప్రముఖులు, పండిట్ పంత్, శుక్లా అందరూ ప్రత్యేకవిమానాల్లో వెంటవెంటనే వచ్చారు.

సర్దార్ మృతకళేబరాన్ని చూచినప్పుడు ధీరోదాత్తుడైన నెహ్రూ భోరున విలపించాడు. పూర్ణకాంతులలో గంభీరంగావున్న ఆమూర్తిని చూస్తున్న జవహర్ కండ్లు, మూడు నిముషాలుగూడా ఆయన కళేబరాన్ని చూడలేక పోయ్యాయి. సర్దారుపోయిన నష్టమంతా జవహరుకే!

అవునుపాపం! ప్రభుత్వంలో తనభారాన్ని, కాంగ్రెస్‌లో తనబాధ్యతను, దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను, ప్రజలనుగూర్చి ఒక్కసారి తలచుకుంటే, ఏకాకిగా నిలచిన జవహర్ భరింగిపోక ఏమిచేస్తాడు?



సర్దార్ భౌతికదేహం ఒక మైలుపొడవున పదిలక్షల ప్రజాసమూహంతో కూడిన వూరేగింపుతో 5 మైళ్ళ దూరానవున్న సోనేపూర్ స్మశానవాటికకు చేర్చబడింది. దారిలో మూడువిమానాలు సర్దారు శవంపై పుష్పవర్షం కురిపించాయి. 17 సంవత్సరాలక్రితం చనిపోయిన సర్దార్ సోదరుడు విఠల్ భాయ్ పటేల్ దహన సంస్కారాలు జరిగిన ప్రక్కనే వల్లభాయ్ దహన సంస్కారాలు గూడా జరిగాయి. కుమారుడు దయాభాయ్ సరిగా 7.46 కు చితికి నిప్పంటించాడు. ఆ సమయంలో విచారసాగరంలో మునిగిపోయిన ఆ పదిలక్షల ప్రజానీకానికి ఓదార్పుమాటలు చెప్పవలసిన జవహర్‌ను ఇతరులు ఓదార్చవలసి వచ్చిందట.

●

వుపప్రధాని మరణానికి పలు దేశాల ప్రభుత్వాలు, నాయకులు సంతాప సందేశాలుపంపారు. మిత్రరాజ్యసమితి అధ్యక్షుడు, కార్యదర్శులు ఆయన మిత్రరాజ్యసమితికి ప్రియమిత్రుడని శ్లాఘించారు.

●

సర్దార్ మరణానికి సంతాప సూచకంగా కేంద్రప్రభుత్వం వారంరోజులు విచారదినాలుగా పరిగణిస్తూ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు రెండు రోజులు సెలవులిచ్చాయి.

●

వల్లభాయ్ ప్రవేశించిన రంగాలు పరిమితం, ఆయన స్వీకరించే బాధ్యతలు చాలతక్కువ. కాని అవి మరొకరు ప్రవేశించుటకవి గా వుండవు. మరొకరు స్వీకరించేవిగా వుండవు. దేనిలో ప్రవేశించినా, దేన్ని స్వీకరించినా అందులో పరాజయముండదు, వాటిలో లోటుపాట్లు,అసంపూర్ణత్వం వుండదు. అదే ఆయన జీవిత విశేషం.

వల్లభాయ్ సమర్థుడైన ప్రజా నాయకుడని ప్రపంచానికి బార్డోలీ చాటింది. రైతులకున్న ప్రతిఘటనాశక్తి అజేయమైందని సర్దార్ రుజువు పరిచాడు. సర్దారు స్వయం ప్రతిభతో విజయమందిన బార్డోలీ సత్యాగ్రహం, జాతీయ వుద్యమానికే నవోత్తేజాన్ని కలిగించింది.

క్రమశిక్షణ, కార్యశూరత్వం, పట్టుదలతో కూడిన జీవితం సర్దారుది. ఈ విశిష్ట విశేష సుగుణాలు ఆయనలో మూర్తీభవించి వున్నవి కాబట్టే, దేశానికి, కాంగ్రెస్‌కు క్రొత్తయిన పార్లమెంటరీ కార్యక్రమ నిర్వహణలాంటి గురుతర బాధ్యతని సర్దారుపై పెట్టబడింది. వల్లభాయ్ లేకుంటే జవాహరు ప్రాతినిధ్యం వహించదగిన సభ్యులనువీరి, గెలిపించి, రెండుసార్లు కాంగ్రెస్ పేరు ప్రతిష్ఠలను యినుమడింపజేశాడు. ఈకర్తవ్య నిర్వహణంలోనే ఆయనను 'ఉక్కుమనిషి' అనే పేరు వచ్చిందేమో?

1947 తర్వాత ప్రభుత్వంలోవుండి, ఆయన చూపిన దక్షతను గమనిస్తే, ఆయన కాంగ్రెస్‌లో కంటే, ప్రభుత్వంలోవుండే దేశానికి ప్రజలకు మేలు చేశాడేమోననిపిస్తుంది.

ఏ చక్రవర్తి ప్రయత్నించని ఒక సమస్యను, చరిత్ర గమనంలో ఏ రాజుగాని, పాదుషాగాని పూనుకొనని ఒక పనికి, కడకు తనదేశాలను తన గుప్పిటిలో పెట్టుకొన్న బ్రిటిష్ప్రభుత్వం తలదూర్చని ఒక విషయంలో, సర్దార్ పటేల్ ధైర్యంగాచొచ్చుకొని, నయంగా, నెత్తురుబొట్టు రాలకుండా, 562 సంస్థానాలను దక్కన దేశంతో కలిపి, భారతదేశమంతా ఏక ఖండముకే కట్టివుండేటట్లు దక్కించారు. ఇంత పని ఏవ్యక్తి చేయగలిగాడు? ఎవరికి గుండెలుండాలిక్కడ? ఎవరు ముందుకొచ్చారు?

ఇంతటి బాధ్యతలను నిర్వహిస్తుండిన సర్దార్ అస్తమయంనుండి దేశం కోలుకోనేదెప్పుడు?

సర్దారులేని లోపాన్ని తీర్చుటకు, జవ్వారుకు తగిన శక్తిసామర్థ్యాలను ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

సర్దారు ఆత్మకు శాంతికలుగుగాక!

---

## నెల్లూరు టీమ్ గెలుపు

గుంటూరులో జరిగిన గాంధీ మెమోరియల్ టోర్నమెంట్సులో, ఫుట్‌బాల్ పోటీలో శ్రీ రాజశేఖర రెడ్డి మెమోరియల్ టీమ్ విజయంపొందిందట.


★ 1950 డిసెంబరు నెలలో విడుదల ★



ఆంధ్ర, రాయలసీమ, నైజాం ప్రాంత
ములలో ముఖ్య కేంద్రాలలో

సాధనావారి మహత్తర సాంఘికచిత్రం

సంసారం

నాగేశ్వరరావు - యన్. టి. రామారావు - రేలంగి - డా॥ దామోదరం
లక్ష్మీరాజ్యం - బాలసరస్వతి - పుష్పలత - సూర్యకాంతం.
మొదలగువారు నటించిన తెలుగుచిత్రము

నిర్మాతలు:
కె. వి. కృష్ణ,
సి. వి. రంగనాథదాస్.
★
దర్శకుడు:
ప్రసాద్

★
—: డిస్ట్రిబ్యూటర్సు :—
ఆంధ్ర: గోకులకృష్ణాపిక్చర్సు, విజయవాడ
రాయలసీమ: మహాత్మా పిక్చర్సు, కర్నూలు
నైజాము: రాజ్యశ్రీ పిక్చర్సు, విజయవాడ

తదితర ప్రాంతములకు — వివరములకు:- సాధనా పిక్చర్సు, 6. గిరిరోడ్డు — మదరాసు 17.

### నర్సారావుపేట డి॥ ము॥ కోర్టులో.

O. S. 431 of 49 E. P. 56 of 50

[illegible] —వాది (D. H.)

[illegible] —ప్రతివాది (J. D.)

గుంటూరు డి॥ నర్సారావుపేట సబ్ డి॥ లో [illegible] గ్రామంలో ప్రతివాది తాలూకు [illegible]: (1) డి॥ నెం 432 కు రు 8–7–0 లు శిస్తుగల యం 8–44 ట్లు [illegible] భూమి [illegible] రు 1–12–0 లు శిస్తుగల యం 3–72 సెంట్లుకు హద్దులు: [తూ] [illegible] [ద] బండారు [illegible] భూమి [ప] [illegible] [ఉ] [illegible] యీహద్దులలోని యం 3–72 ట్లు పర్యాయపాట రు 900/- లు. (2) డి॥ నెం 833 కు, రు 3–4–0 లు శిస్తుగల యం 2–58 ట్లు, రు 0–15–0 లు శిస్తుగల యం 0–75 ట్లు [illegible] హద్దులు: [తూ] [illegible] [ద] [illegible] [ప] బండారు [illegible] భూమి [ఉ] [illegible] యీహద్దులలోని రు 0–75 ట్లు [illegible] పర్యాయపాట రు 200/- లు.

—వేలంవాయిదా 8–1–51 తేది.

వి. వి. హనుమంతరావు,
డిక్రీహోల్డరుపక్షీలు.

## చిత్రజగత్

( 1 వ పేజీకొరవ )

[illegible]

## మనీలాల్ మరణం

బొంబాయి [illegible] శ్రీ మనీలాల్ 2 తేదీ [illegible] మరణించారు. [illegible] చిత్ర [illegible] సినిమా [illegible] ప్రాణాలు కోల్పోయారు. [illegible] మోషన్ పిక్చర్స్ [illegible] ఎ [illegible] ఫిలిం [illegible] ప్రధాన [illegible] మోషన్ పిక్చర్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడుగాను ఎన్నుకోబడ్డారు.

మనీలాల్ అకాలమరణానికి ఫిలింపరిశ్రమ కన్నీరు పెట్టుకొన్నది.



“ పాయి బా బా ” లో ఒక సన్నివేశం

## విశాలాంధ్రి

(1-వ పేజీ కొరవ)

చేనేతవారికి ప్రభుత్వం, చాలినంత నూలు సరఫరా చేయించాలనీ, పొగాకు పేరను కేసులు ఈ సెలాఖరులోగా పస్తయి చేయించవలెననీ, బుడమేరు, వన్నేరు, పట్టెయ్యకోడు, కొల్లేరు, ఉప్పుటేరు స్కీములను వెంటనే కాంక్రీట్ చేసి ఈ సంవత్సరం పని ప్రారంభించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

వ్యవసాయ కూలీలు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సేద్యపు పనుల్లో మునిగివుంటారు గనుక వారికి గాత్రిపూట గ్రామ [illegible] పనులు తొలగించాలని జిల్లా సూపరింటెండెంటుగారిని, జిల్లా కలెక్టరు గారిని కోరుతూ తీర్మానించారు.

# ఫెర్గూసన్ మితవ్యయంతో సంవత్సరంపొడవునా చక్కగా పనిజేస్తుంది




“ఫెర్గూసన్” ట్రాక్టరు పనిచేయడంలోనూ, ఆకారంలోనూ మార్కెటులోవున్న ట్రాక్టర్లన్నింటిలోకి మిక్కిలి శ్రేష్టమైనది. అనేక ఉపకరణాలతోకూడి, మిక్కిలి చక్కగా, అతి చౌకగా మీపొలంలో సేద్యపుపనులన్నీ జరిపిస్తుంది. విద్యాలయయుక్తమైన ప్లానులు, సర్వీస్ ప్లానులు, ట్రాక్టర్ల స్పేరుపార్టులు అమ్మడం- ఇవి కలిగియున్న ఏకైకసంస్థ “ఫెర్గూసన్” ట్రాక్టర్ [illegible] ఒక్కటే. పది అంగుళముల లోతుకల రెండుచాళ్ల నాగేలు అమర్చబడ్డ యిది ఎలాటి భూములలోనైనా మినుమిక్కిలిగా పనిజేస్తుంది.



విత్తనములు నాటు యంత్రము
విశ్వవిఖ్యాతి చెందిన యీ యంత్రము గంటకు నాలుగు యకరాలలో విత్తనాలు నాటుతుంది.



దున్నినభూమిని చదును చేసేయంత్రము.
దున్నిన తర్వాత, గడ్డల పచ్చటిని పగులగొట్టి, చదును చేసి, విత్తనం నాటుటకు అనుకూలముగా చేయును.

డిస్ట్రిబ్యూటర్లు: కమాని ఇంజనీరింగు కార్పొరేషన్ లిమిటెడ్,
కమాని ఛేంబర్స్, నికోల్ రోడ్డు, బెల్లార్డ్ ఎస్టేటు, బొంబాయి

ప్రతి జిల్లాలోను స్టాకిస్టులు కావలెను. డెమాన్‌స్ట్రేషన్ వివరాలు డీలర్సును అడగండి

డీలర్సు: కమాని యింజనీరింగుకార్పొరేషన్ లిమిటెడ్,
సాకర్ హౌస్ నెం 2 రు, జోన్సువేన్, జి. టి. మదాసు

K. B Ltd.

# నెల్లూరు క్షామం

పెన్నకు యిప్పటికి నీళ్లురానికారణంగా, ఆనకట్టక్రింద హెచ్చులయ్యే దాదాపు 20 వేల ఎకరాలు ఎండిపోయేపరిస్థితి ఏర్పడింది. శాసన సభ్యుడు శ్రీ రామచంద్రయ్యగారు మద్రాసులో గావించిన కృషి మూలంగా తుంగభద్రనీరు పెన్నకువదలు ఏర్పాటుజరిగినా, యిప్పటికి ఒక చుక్కరాలేదని తెలుస్తున్నది. నెల్లూరు, కలిగిరి చెరువుల నీరుకూడా వదలబడలేదనే ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో విచారించగా తెలిసింది. త్వరలో ఏదో ఒక ఏర్పాటు గావించకుంటే డెల్టాలోకూడా పైర్లు ఎండిపోయి కరువు ఏర్పడేట్టున్నది.

* *

నెల్లూరు ఆనకట్ట సహాయసంఘ అధ్యక్షుడు శ్రీ కావటూరు లింగారెడ్డిగారు ఈక్రిందివిధంగా ప్రకటిస్తున్నారు.

“ఆనకట్టక్రింద 20 వేల ఎకరాలు ఇదేస్థితిలో వుంటే ఎండిపోతుంది. ఇందులో చాలభాగం 2, 3 తడులువుంటే పండుతుంది. కొంతభాగానికి యింకనూ ఎక్కువకావలసి వుంటుంది. దీనికి నెల్లూరుచెరువు నీళ్ళుగాని, కలిగిరి రిజర్వాయరు నీళ్ళుగాని సప్లయిచేయుట అవసరము. వీటినీరు వీటికిందవదలనందువల్ల, వాటిక్రిందపైర్లకు నష్టముండదు. తుంగభద్రనీరు వదిలేదుగాని, పైన ప్రభుత్వానికి సంబంధించని కట్టుకొమ్మలు చాలవున్నవి. వాటికిపోను మిగతనీరు క్రిందకురావలసివుంటుంది. డి. పి. డబ్ల్యు. వారు వాటిని తెగగొట్టించి, నీరు క్రిందకువచ్చే సదుపాయంచేయుడం అవసరం. పది సంవత్సరాలక్రితం యిదేపరిస్థితి ఏర్పడ్డప్పుడు ఆ విధంగా డిపార్టుమెంటు తెగగొట్టించి నీరు యిచ్చారు. ఈ నెలాఖరులోపల సభపెట్టి తగిన సదుపాయమును ఆలోచింతుము. ఏదైనా సూచన అన్నదమ్ముల వారు తెల్పవచ్చును.”

* * *

నెల్లూరు జిల్లాలలో కొత్తూరు, ఇందుకూరుపేట మొదలగు తూర్పుగ్రామాలలో అధికార్లు ప్రోత్సాహపర్చినావేయనందువల్ల నీళ్లులేక నాట్లుయిపోయి నోటికాడికొచ్చినపైర్లు ఎండిపోతున్నవి. ఇప్పుడు నీళ్లుయివ్వకపోయినయెడల పంటలు సగానికి సగం తగ్గిపోగలవు. కలెక్టరు, యింజనీరుగారలు ప్రత్యేక శ్రద్ధ తీసివున్న నీళ్లను సక్రమంగా పంపకమయ్యేట్టు చేయడం అత్యంత అవసరం.

—గునపాటి సుబ్బరామిరెడ్డి.

# యుద్ధభయంతో....

## అమెరికాకు గంగ వెర్రులు!

## బ్రిటన్ జారుడు విధానం!!

## ఫ్రాన్సు పితలాటం!!!

చరిత్రలో ఒకనాడు ఎంతో అహితివుగా వున్న విషయం. మరికొన్నాళ్లకు పరమ సత్యంగా పరిణమించడం జరుగుతూవుంటుంది. ఒకనాడు చేయరానిపని చేయడంవల్లను, చేయవలసిన పని చేయకపోడంవల్లను- పరిస్థితులు విషమించి, పరిణామాలు విశృతం కావడమున్నూ జరుగుతూ వుంటుంది.

రెండో ప్రపంచయుద్ధం జరుగుతూవున్న సమయంలో- అమెరికన్ విమానాలు జర్మనీపై వేల సంఖ్యల్లో దాడిచేసి, బాంబులను గ్రుమ్మరిస్తున్న తరుణంలో- హిట్లర్ అన్నాడు: "జర్మనీని నాశనంచేయాలని ప్రయత్నించకండి. అసలు ఈ యుద్ధంలో అక్షరాజ్యాలను అణగార్చివేయాలని మిత్రరాజ్యాలు ప్రయత్నించినట్లయితే వాటి ముప్పును అవి చేజేతులా తెచ్చుకొంటున్నవన్న మాట. ముఖ్యంగా అమెరికా బ్రిటన్‌లు నా హితవచనాల పాలించినట్లయితే, బాగుపడతాయి. లేకపోతే, దశాబ్దాలవరకు అవి అశాంతితో బ్రతికి చివరకు సర్వనాశనమైపోతాయి".

ఒకవంక యుద్ధం ముమ్మరంగా జరుగుతూ వున్న సమయంలో శత్రువే (హిట్లర్) ఇట్టి హితవచనాలను పలకడం విపరీతంగానే కనపడింది అమెరికా, బ్రిటన్‌లకు! యుద్ధ పరిణామాల దృష్ట్యా ఆ పలుకులలో కొంత సత్యం గోచరించినా, ఆంగ్లో-అమెరికన్ యుద్ధాధినేతలు వాటిని పూర్తిగా విశ్వసించలేకపోయారు; కనీసం రాగల పరిణామాల దృష్ట్యానైనా వాడు అన్యమార్గాన్ని అనుసరించగల ధైర్యాన్ని ప్రదర్శించలేకపోయారు.

హిట్లరు, వాడు ఎట్టిఉద్దేశంతో అమెరికా, బ్రిటన్‌లకు ఈ హెచ్చరిక చేశాడోగాని, చరిత్ర జరిగినకొలదీ, అతడి హెచ్చరిక ప్రత్యక్షరం సత్యమైపోతోంది...!

"జర్మనీని నాశనంచేయవద్దు...అసలు అక్షరాజ్యాలను నాశనంచేయవద్దు" అని హిట్లరు చెప్పడంలోనే ఈచరిత్ర సత్యం ఇమిడివుంది. హిట్లరు వాడు ఏదిచేయవద్దన్నాడో అమెరికా బ్రిటన్‌లు అదనిచే చేశాయి. ఐరోపాలో జర్మనీని, ఆసియాలో జపాన్‌ను అవి నేలమట్టంచేశాయి.

నిజానికి 'ఐరోపా - ఆసియా' ఖండాలలో వ్యాపించివున్న 'సోవియట్ రష్యా'కు జర్మనీ పశ్చిమదిశలోను, జపాన్ తూర్పుదిశలోను- రెండు బలమైన ప్రతిశక్తి దుర్గాలుగా ఏర్పడివున్నాయి. ఐరోపా, ఆసియా ఖండాలనుండి రైటుకు పాకకుండా ఈ రెండుదేశాలు నిరోధిస్తూ వుండినవి. జర్మనీ జపాన్‌లు రెండూ బలంగావుండడమంటే ఇటు బ్రిటన్‌కు, అటు అమెరికాకు రష్యావలని ప్రమాదం కొంత నివార్యమైనట్లే! కాని, రెండో ప్రపంచయుద్ధంకృతంగా జర్మనీ జపాన్‌లు రెండూ సర్వనాశనమైపోయాయి. రష్యాకు తూర్పు పడమరలలోగల ప్రతిశక్తి దుర్గాలు కుప్పకూలిపోయాయి. ఫలితంగా రష్యాప్రతాపం నిర్నిరోధంగా అటు బ్రిటన్‌ను, ఇటు అమెరికాను నేడు తాకుతున్నది. ఆ ప్రతాపజ్వాలలకు నేడు అమెరికా బ్రిటన్‌లు కుతకుత ఉడుకుతున్నవి-ఇదే చరిత్ర చూపిన ప్రతాపం! ఇట్టిదానినే 'ఒకనాటిమంచి, వేరొకనాడుచెడ్డ' అంటారు!

### కొరియా కొరివి....

కొరియాలో అంటుకొన్న కొరివితో అమెరికా తలగోక్కొన్నది. తానేగాక, ఇతరదేశాల తలలనుకూడా కొంతవరకు గోక్కిస్తోంది.

ట్రూమన్‌కు, మాకార్థర్ మంగళారి గా తయారయ్యాడు. కొరియాలో మొదట నామమాత్రంగా సైనికచర్యలకుదిగి, మెకార్థర్‌వంటి



నుండి మొలలోతువరకు కూరుకుపోయి - ఇప్పుడు బయటికి బైటపడడం పెద్దప్రశ్న కాగా, అమెరికా ప్రతిష్టకోసం పెనుగులాడుతుంది! మంచూరియా సరిహద్దులవరకు ముందెత్తిన అమెరికన్ సైన్యవాహినులు నేడు పాటుపడి దక్షిణకొరియాలోకంతా వెనుదిరిగి పరుగెత్తుకు పారిపోయాయి - ఇట్టి సమయంలో 'కొరియా యుద్ధపరిణామాలు' అమెరికాను గంగ వెర్రులెత్తించివేస్తున్నాయి - ఎట్లయినా, కొరియాసమస్యలో గౌరవం దక్కించుకోవడానికి అమెరికా సతమతమైపోతోంది. అందుకు అది అన్నివిధములైన ప్రయత్నాలకు పాల్పడుతోంది!

"38 వ అక్షాంశమదాటి చైనీయసైన్యాలు దక్షిణకొరియాలోనికి రాకూడదు. శాంతిమార్గాల ద్వారానే సమస్యలన్నిటినీ పరిష్కరించుకోవాలి. ముందుగా యుద్ధవిరమణ జరిగితీరాలి" అంటూ ఆసియా రాజ్యాలద్వారా శాంతిసూచనను చేయించడానికి బ్రిటన్ పూనుకున్నది. అందుకోసం అమెరికా, బ్రిటన్‌ను దేవురించింది కాని, ఈ ప్రయత్నం ఫలించలేదు.

అమెరికాలోవున్న కమ్యూనిస్టుచైనా రాయబారివర్గాన్ని సామదాన భేదోపాయాలద్వారా లొంగదీసుకోవాలని అమెరికా విదేశాంగ కార్యాలయం అనేక ప్రయత్నాలుచేసింది. కాని, చైనారాయబారవర్గంవారి విడిది బసనుండి బైటకు రానేలేదు - ఇందువల్లకూడా అమెరికా భంగపడింది.

### బ్రితిమలాటలూ భంగపాటులూ....

బ్రతిమలాడటం, భంగపడటం అయిపోతే, ఇక దేశాన్ని యుద్ధానికి సన్నద్ధంచేయటంతప్ప గత్యంతరం లేకపోయింది, ట్రూమన్‌కు!

'దేశానికిది ప్రమాదస్థితి' అంటూ ప్రకటించి యుద్ధ, రక్షణకార్యాలకు ట్రూమన్ 'డిక్టేటు' లయినాడు.

1950 సంవత్సరానికి మంజూరైన సైనిక వ్యయం ఏనాడో ఖర్చుఅయిపోగా 1951 కాలానికి ధనాన్నికూడా హెచ్చించడానికి, అదనపు సైనికవ్యయపు మంజూరుకు అతడు కాంగ్రెసును అర్థించాడు.

పశ్చిమయూరప్ రాజ్యాలను యుద్ధసన్నాహాల కుపక్రమించమన్నాడు. అమెరికన్ సప్లయిల విషయమై ఆయాదేశాలకు కొత్తవాగ్దానాలిచ్చాడు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణసన్నాహాలకు అన్ని కార్యకలాపాలు హుటాహుటిగా జరపడానికి అతడు పూనుకున్నాడు.

అట్లాంటిక్ సమాఖ్యలో పాల్గొంటున్న 12 దేశాల ప్రతినిధులు గత 18 వ తేదీన బెల్జియం రాజధానీనగరం బ్రసెల్సులో సమావేశమై యుద్ధ కార్యక్రమాలయెడల ఏకీభావాన్ని ప్రదర్శించారు.

పశ్చిమ యూరప్ సర్వసైన్యాధ్యక్షునిగా జనరల్ ఐజన్‌హోవర్ నియమితుడైనాడు. ఫీల్డుమార్షల్ మాంట్‌గామరీకూడా ఈ సమాఖ్యలో ప్రధానమైన పదవిని ఈ తరుణ నిర్వహిస్తున్నాడు.

చివరకు- జర్మనులనుకూడా పశ్చిమయూరప్ సైన్యాలలో చేర్చుకొనడానికి బ్రసెల్సు మహాసభలో పాల్గొన్న అన్నిదేశాలచేత అమెరికా అంగీకరింపజేసింది.

ఈ విధంగా అమెరికా, యుద్ధంవిచ్చుకొని కంగారుపడిపోతున్నది; ఇతర మిత్రదేశాలను కూడా కంగారుపెట్టేస్తున్నది.

### కంగారు, కాళ్లువిరగ దొక్కుకోవడమూను...

ఏదో 'యుద్ధప్రమాదం' సోకిందనిచెబుతూ అందరికీ హడలెత్తించే అమెరికాధోరణికి ఇతర మిత్రదేశాల సహకార సానుభూతులు ఎంతవరకు వుంటాయో, ఈ సందర్భంలో కొంచెం సమీక్షించుకోవడం చాలా అవసరం.

ముఖ్యంగా, బ్రిటన్, ఫ్రాన్సుల సహకారం పూర్తిగా వుంటుందనేది అనుమానాస్పదమే- ఏమంటే, రెండోప్రపంచయుద్ధం కృతంగా చితికిపోయిన బ్రిటన్, ఫ్రాన్సులు నేటి పునర్నిర్మాణ దశనువీడి యుద్ధంలో దూకడానికి సిద్ధంగాలేవు.

అందులోను బ్రిటన్‌కు ఈ విషయంలో ద్వైదభావం ఏర్పడింది. ఆసియాఖండపు యుద్ధంలో దిగడానికి బ్రిటన్ సుతరామూ అంగీకరించడంలేదు. కారణం? ఆసియాలో నేడు బ్రిటన్‌కు ఎట్టి వలసరాజ్యస్వార్థాలు లేకపోవడమే! అందుచేతనే, ఐరోపాలో యుద్ధంవచ్చినట్లయితే తాను సిద్ధమవుతానని అట్లీ, ట్రూమన్‌తో అసందిగ్ధంగా వాషింగ్‌టన్ సమావేశంలో చెప్పి వచ్చాడని కొన్ని బ్రిటిష్ పత్రికలు వ్రాస్తూ వున్నాయి. అసలు బ్రిటీషు యుద్ధవాయువును

— కొరకు 7-వ పేజిలో.

## ఇంతకీ రాగలయుద్ధం - ఆసియాలోనా? ★ ఐరోపాలోనా? లేక రెండుచోట్లానా???

మీ తృప్తే — మా ఆనందం!

—— రాండి ——

స్త్రీలకు ★ పురుషులకు

పండుగల నిమిత్తం అన్ని రకాలలోను మేము స్వయంగా వెళ్ళి మంచిమంచి రకాలు ఏరి తెచ్చినాము.

ముందువచ్చినవారికి మంచిరకము లభింపగలవు

లక్ష్మీ స్టోర్సు ★ చిన్న బజారు, నెల్లూరు

Editor, Printer - & Publisher N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.